



మేడారంలో మినీ వైభవం

* రద్దీగా మారిన తల్లుల గద్దెల ప్రాంగణం
* భక్తులకు సౌకర్యాలు కల్పించిన అధికారులు

చిన్నజాతరకు పోటెత్తుతున్న భక్తజనం

7

మినీ జాతరకు జనం పోటెత్తుతున్నారు. లక్షలాది భక్తులు మేడారం బాట పడుతున్నారు. బుధవారం మండమెలిగే పండుగతో ఆరంభమైన చిన్నజాతరలో రెండోరోజైన గురువారం వివిధ ప్రాంతాల నుంచి సుమారు 4లక్షల మంది భక్తులు తరలొచ్చారని అధికారులు తెలిపారు. తొలుత జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి.. కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్న అనంతరం సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలుకుతూ డోలు వాయిద్యాల మధ్య గద్దెలకు చేరుకుంటున్నారు. ఎత్తు బంగారం (బెల్లం)తోపాటు పూలు, పండ్లు, పుసుపు, కుంకుమ, చీర, సారె, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. లక్షలాది భక్తజనంతో మేడారం గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇక రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

- తాడ్వాయి, ఆంధ్రజ్యోతి





గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ



వనదేవతలను దర్శించుకుంటున్న మంత్రి సీతక్క

గద్దెల నుంచి పూజారులు వెళుతున్న క్రమంలో సంతు పడుతున్న భక్తులు

భక్తురాలి పూనకం



మల్యాల మామిడితోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మల్యాలలోనే ఉద్యాన కళాశాల ఏర్పాటు

* స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్యాల గ్రామంలోనే హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలం మల్యాల మామిడితోటను గురువారం రైతులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెన్నారెడ్డి రఘోత్తమరెడ్డి 154 ఎకరాల భూమిని ప్రభుత్వానికి దానం చేశారని చెప్పారు. అందులోనే 20 ఎకరాల భూమిలో హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆరు నెలల్లో నిధులు మంజూరు చేసి, ఇక్కడే శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. సర్వే నెంబర్ 551లో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం 35 ఎకరాల భూమి అవసరం ఉండగా, 75 ఎకరాల భూమి ట్రెంచ్ కొట్టి అందులో 36 ఎకరాల భూమిని మాజీ ఎమ్మెల్యే పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. హార్టికల్చర్‌లో స్థానికులకే 60 శాతం ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈసమావేశంలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జెన్నారెడ్డి మురళీధర్‌రెడ్డి, దేవరం ప్రకాష్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు ముత్తయ్య, చీమ్లానాయక్, అంజిబాబు, శేఖర్, వెంకన్న, సుందర్, రమేష్, చంద్రు, సునీల్, శ్రీను, మంగీలాల్ పాల్గొన్నారు.

కమనీయం..

సీత - రామ, రుక్మిణి - వేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలు

* ఒకే మండపంలో ఇద్దరు దేవుళ్లకు పెళ్లి
* భారీగా తరలివచ్చిన భక్తులు



మంగళ సూత్రం భక్తులకు చూపుతున్న అర్చకులు

నర్సింహులపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జయపురంలో కొలువుదీరిన సీతా-రామ, రుక్మిణీ- వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం మండలంలోని జయపురంలో అర్చకుల వేదమంత్రాలతో బుధవారం అర్ధరాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఏటా మాఘపౌర్ణమిని పురస్కరించుకొని ఒకే కల్యాణ మండపంలో ఇద్దరు దేవుళ్లకు కల్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతా-రామ, రుక్మిణీ-వేణుగోపాల స్వాముల ఉత్సవ విగ్రహాలను గట్టెక్కించి మూడు రోజులపాటు యాగం నిర్వహించారు. ప్రత్యేక పూజాకార్యక్రమాల అనంతరం మూడోరోజైన నిండు పౌర్ణమి రోజున స్వాముల ప్రతిమలను గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, ప్రధాన కూడలిలో ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. కల్యాణ మండపంలో ఆలయం ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ చైర్మన్ నేలకుర్తి అశోక్‌రెడ్డి రేణుక దంపతులు, వంగాల ప్రవీణ్‌కుమార్ దంపతులు, జంపాల రాము ధనలక్ష్మి దంపతులు, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సతీమణి జాటోతు ప్రమీలతో పాటు గ్రామానికి చెందిన అన్ని కులపెద్దల సమక్షంలో అర్చక బృందం స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ రూ.50వేలు విరాళంగా అందజేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ ప్రకటించారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు నెల్లికుదురు, తొర్రూరు, దంతాలపల్లి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మాజీ ఎంపీటీసీ నేలకుర్తి మంజుల యాకూబ్‌రెడ్డి, సత్తిరెడ్డి, గోపాల్‌రెడ్డి, అశోక్ రెడ్డి, అన్నంగి శేఖర్, రావుల శ్రీను, బాల్నే ఐలయ్య, రాసమల్ల భద్రయ్య, మల్లయ్య, భిక్షమయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి

హామీలు నెరవేర్చడంలో సర్కారు విఫలం

* ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది
* కాంగ్రెస్‌లోనూ అసమ్మతి మొదలు
* ఇప్పుడు ఎన్నికలొస్తే.. వంద సీట్లు గెలుస్తాం
* బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

6

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



8

'మోడల్' హాస్టల్‌లో బియ్యం కాజేస్తున్న సిబ్బంది

* విచారణ జరిపిన ఆర్ఐ, ఎస్సై



విచారణ జరుపుతున్న ఆర్ఐ సౌజన్య, ఎస్సై మురళీధర్‌రాజ్

కేసముద్రం, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : కల్వల ఆదర్శ పాఠశాలకు అనుబంధంగా కేజీబీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల వసతిగృహంలో సిబ్బంది కొద్దిరోజులుగా బియ్యం మాయం చేస్తున్నట్లు సమాచారం అందడంతో.. అధికారులు విచారణ జరిపారు. గురువారం ఎంఆర్ఐ సౌజన్య, ఎస్ఐ మురళీధర్ రాజ్, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌జ్యోతి హాస్టల్‌కు వెళ్లి విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ హాస్టల్‌లో వంట చేస్తున్న ఓ మహిళ భర్త15కిలోల చొప్పున మూడు బస్తాల్లో సుమారు 45కిలోల బియ్యాన్ని హాస్టల్ ప్రహరీ వెంట వేసి, తరలిస్తుండగా గ్రామస్థులు చూసి సమాచారం అందించినట్లు తెలిపారు. ఈబియ్యాన్ని హాస్టల్ నిర్వాహకురాలే తీసుకువెళ్లాలని సూచించినట్లు వారువెల్లడించినట్లు చెప్పారు. గతంలోనూ ఇలాగే పలుమార్లు బియ్యం తీసుకువెళ్లారని తెలిపారు. ఈ మేరకు బియ్యాన్ని సీజ్‌చేసి బాధ్యులైనవారిపై చర్యల కోసం నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు ఆర్ఐ తెలిపారు.

విద్యార్థులే.. కూలీలు?

ఇటుకలు మోయించిన ఉపాధ్యాయులు

* కేసముద్రం స్టేషన్ స్కూల్లో రెండు రోజులుగా కఠిన పనులు
* వీడియో వైరల్, అలాంటిదేమీ లేదంటున్న హెచ్‌ఎం



కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాలలో ఇటుకలను మోస్తున్న విద్యార్థులు

కేసముద్రం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : బడిబయట పనులు చేస్తున్న విద్యార్థులను స్కూళ్లల్లో చేర్పించాలని ఓ వైపు ప్రభుత్వం సూచిస్తోంటే.. పాఠశాలకు విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు వచ్చిన చిన్నారిలతో బండరాళ్లు, ఇటుకలను మోయిస్తున్న ఘటన కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ స్కూల్ తరగతి గదిలో గత ఏడాది బండరాళ్లు ఎగుడుదిగుడుగా ఉండడంతో వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. తొలగించిన ఈ బండరాళ్లను గోడ వెంట పేర్చారు. తాజాగా ఈ బండరాళ్లను బుధవారం నాలుగు, ఐదో తరగతి చిన్నారి విద్యార్థినీ, విద్యార్థులతో మోయించి పాఠశాల తరగతి గది ఎదుట విద్యార్థులు ఆడుకునే మైదానంలో పరిపించారు. పెద్దషాబాదు రాళ్లను నలుగురు, ఐదుగురు విద్యార్థుల చొప్పున ఒకటి మోసుకుంటూ మైదానంలో పరిచినట్లు అక్కడి సిబ్బంది ఒకరు తెలిపారు. ఇటీవలె వచ్చిన వరదలకు పాఠశాల ప్రహరీ కూలిపోయింది. ఈ ప్రహరీకి సంబంధించిన సిమెంటు ఇటుకలను గురువారం ఉపాధ్యాయులు మోయించినట్లు పలువురు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు విద్యార్థులతో పనులు చేయించిన ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము కష్టపడి కూలీ పనులకు వెళుతూ విద్యార్థులను బడికి పంపిస్తే ఇక్కడ కూడా పనులు చేయిస్తున్నారని వాపోయారు. ఈ తరగతి గది పక్కనే ఉన్న మండల విద్యావనరుల కేంద్రం ఉండడం గమనార్హం. ఈ విషయంపై విచారణ జరిపి బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని పలువురు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడు దేవ్‌సింగ్‌ను వివరణ కోరగా, తాము విద్యార్థులతో ఎలాంటి పనులు చేయించలేదని చెబుతున్నారు.

పోలీసు పహారా మధ్య ఎన్‌హెచ్ సర్వే

* సాలార్ తండాలో రైతుల ముందస్తు అరెస్టు, ఠాణాలకు తరలింపు
* మార్కింగ్ వేసిన అధికారులు



సాలార్‌తండా వద్ద జాతీయ రహదారి -930 పీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు



మహబూబాబాద్ శివారు సాలార్‌తండా వద్ద మోహరించిన పోలీసులు

మహబూబాబాద్‌టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రం శివారు సాలార్‌తండా వద్ద పోలీస్ పహారా నడుమ జాతీయ రహదారి -930పీ సర్వేను గురువారం అధికారులు పూర్తి చేశారు. కొన్ని రోజులుగా వాయిదాపడుతూ వస్తున్న సర్వే ఎట్టకేలకు పూర్తయింది. వలిగొండ నుంచి మహబూబాబాద్ మీదుగా భద్రాచలం వరకు వెళ్లే జాతీయ రహదారి (ఎన్‌హెచ్)-930పీ అలైన్‌మెంట్‌ను మార్చాలని అనేక సంవత్సరాలుగా సాలార్‌తాండా గిరిజన రైతులు తమ డిమాండ్‌ను వినిపిస్తూ వస్తున్నారు. తమ ఇళ్ల, భూములు కోల్పోతున్నామని ఆందోళనలు చేయడం, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు చేయడంతో పాటు జాతీయ రహదారి సర్వేకు వచ్చిన అధికారులను సైతం అడ్డుకున్నారు. ఈక్రమంలో సర్వే వాయిదా పడుతూ వచ్చింది. ఎలాగైనా సర్వే పూర్తి చేయాలని సంకల్పించిన అధికారులు మానుకోట డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారు జామున భారీ పోలీస్ బలగాలతో సాలార్ తండా వద్దకు చేరుకున్నారు. ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా ఉండేందుకు తండాకు చెందిన కొంత మంది గిరిజన రైతులను ముందస్తుగా అరెస్టు చేసి అటు కురవి, ఇటు మానుకోట టౌన్ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. మిగిలిన కొంతమంది రైతులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, వారిని సైతం అరెస్టు చేశారు. మానుకోట తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎన్‌హెచ్ డీఈఈ అమీర్‌పాష నేతృత్వంలో కంబాల చెరువు నుంచి సుమారు 750 మీటర్ల పొడవునా ఎన్‌హెచ్-సర్వేను పూర్తి చేసి, మార్కింగ్ వేశారు. 28 మంది రైతులకు సంబంధించిన భూమిలో నుంచి జాతీయ రహదారి పోతుందని అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక అరెస్టు చేసిన రైతులను తిరిగి వదిలేశారు. జాతీయ రహదారి నిర్మాణంతో తమ ఇళ్ల, భూములు కోల్పోతున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు పునరాలోచించి తమకు న్యాయం చేయాలని సాలార్ తండా గిరిజన రైతులు విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ అలైన్‌మెంట్‌ను మార్చి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరం నుంచి జాతీయ రహదారిని నిర్మించాలని కోరుతున్నారు. ఈ సర్వేలో ఎన్‌హెచ్ ఏఈ మదన్, ల్యాండ్ సర్వే ఏడీ నర్సింహమూర్తి, బుచ్చయ్య, రంజిత్, లక్ష్మణ్, ఆర్ఐ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

MONTFORT SCHOOL - CBSE
Darga Road, Fathimanagar, Kazipet, Hanumakonda.
Cell: 7901011255, 6303474352

WANTED
* High School: English, Hindi, Maths, Social
* Middle School: Hindi, Science
* Primary School: English, Social
* Pre-Primary: Nursery, LKG, UKG

Timings: 9am Written Test, Followed by an INTERVIEW and DEMO

Send your Resume to Email: montfortkazipet@gmail.com
Interview Date: 16-02-2025 (Sunday)

PM SHRI KENDRIYA VIDYALAYA WARANGAL
Near Rajiv Gruhakalpa, Battupalli, Kadipikonda Vill. Kazipet, Hanamkonda

WALK - IN - INTERVIEW

Eligible candidates are invited to attend a Walk-in Interview for preparing a panel of teachers for appointment on a CONTRACTUAL BASIS against vacancies for the session 2025-26 in the following categories:

Important Instructions:
* Candidates must bring original documents and a set of self-attested photocopies.
* Registration closes at 10:00 AM on 19.02.2025.
* Detailed eligibility criteria and the bio-data form can be accessed from the website https://warangal.kvs.ac.in

1. PGT (English, Hindi, Mathematics, Physics, Chemistry, Biology, Computer Science),
2. TGT (English, Hindi, Sanskrit, Mathematics, Science, Social Science), Primary Teachers (PRT)
3. Sports Coach, Vocational teacher in electrical and electronics, Educational Counselor, Computer Instructor, Special Educator, Yoga Instructor

Venue : PM SHRI KV WARANGAL, KADIPIKONDA.
Date : 19-02-2025 at 8:30 AM

Sd/- Principal

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం కలర్ స్క్వేర్ సెం.మీ. మాత్రమే Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

కడియం అవకాశవాది

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక ఖాయం
- బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జనగామ, పెంబర్తిలో పర్యటన


పెంబర్తిలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

జనగామ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అవకాశవాది అని, పదవుల కోసం పార్టీ మారిన ఆయన్ను ప్రజలు క్షమించరని బీఆర్‌ఎస్ నేత, ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. గురువారం జనగామజిల్లా పర్యటనకొచ్చిన ఆమె యశ్వంతాపూర్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ మారి ఏడాదైనా ఘన్‌పూర్‌కు కడియం ఒక్క రూపాయి తీసుకురాలేదన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అద్భుతమైన తీర్పులు వస్తున్నాయని, న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, బీఆర్‌ఎస్‌కు అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నుంచి ఎన్నికై పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరికి వ్యతిరేకంగా తీర్పు రావడం, తద్వారా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే సమ్మక్క-సారక్క బ్యారేజీ పనులు 95 శాతం పూర్తయ్యాయని, అధికారంలోకి వచ్చి ఏడాదైనా మిగిలిన 5 శాతం పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని కవిత విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో జరిగిన మోసం కడియం శ్రీహరికి తెలియదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి మిగిలిన 5 శాతాన్ని ఎందుకు చేయించలేకపోతున్నారని ప్రశ్నించారు. నాడు తెలంగాణ ఉద్యమం దెబ్బకు ఆఘమేఘాల మీద చంద్రబాబు వచ్చి దేవాదుల ప్రాజెక్టుకు పునాది వేసి వెళ్లారని, కానీ ఏళ్లుగా నిర్మాణం పూర్తి కాలేదన్నారు. బీఆర్‌ఎస్ హయాంలోనే దేవాదుల పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. సమ్మక్క సారక్క బ్యారేజీలో ఏడాదిగా తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, కేసీఆర్ కిట్ పథకాలను నిలిపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. తులం బంగారం పేరుతో మహిళలను మోసం చేసి ఓట్లు వేయించుకుందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల ఏమైందని, కాలేజీ యాజమన్యాలు ఫీజులకోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, దీంతో తప్పని పరిస్థితుల్లో తల్లితండ్రులు ఫీజులు చెల్లిస్తున్నారని కవిత విమర్శించారు. జనవరి 26 వరకు రైతు భరోసా డబ్బులు టకీటకీమంటూ పడతాయని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారని, కానీ ఎక్కడా సంపూర్ణంగా వచ్చిన దాఖలాలు లేవన్నారు. అందరికీ రుణమాఫీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారని, కానీ ఎవరిని కదిలించినా రుణమాఫీ కాలేదనే చెబుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేవలం 10 శాతం కూడా ధాన్యం సేకరణ చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దంగా, మోసం అన్న పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆడిన అబద్ధాలను ఎండగడతామని, నిజంతోనే కాంగ్రెస్ పార్టీ నైజాన్ని బయటపెడతామని స్పష్టం చేశారు. సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్‌ఎస్ నేతలు క్యామ మల్లేశం, సేవెల్లి సంపత్, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, గద్దల నర్సింగరావు, బాల్దె సిద్ధిలింగం, బక్క నాగరాజుయాదవ్, కందుకూరి ప్రభాకర్, బాల్దె విజయ పాల్గొన్నారు.

పెంబర్తి హస్తకళల కేంద్రం సందర్శన

జనగామ పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కవిత గురువారం ఉదయం జనగామ మండలం పెంబర్తిలోని హస్తకళల కేంద్రాన్ని సందర్శించారు. హస్తకళల పనితీరును అడిగి తెలుసుకున్నారు. తయారు చేసి సిద్ధంగా ఉన్న హస్తకళలను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. గ్రామంలో మహమ్మాయి అమ్మవారిని దర్శించుకొని పూజలుచేశారు. అనంతరం రోడ్డుప్రమాదంలో గామపడ్డ బీఆర్‌ఎస్ నాయకుడు చిన్నబోయిన రాజును పరామర్శించారు. అనంతరం బీఆర్‌ఎస్ కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. అనంతరం జిల్లాకేంద్రంలో జాగృతి నాయకుడు పసునూరి మురళి గృహ ప్రవేశానికి హాజరయ్యారు.

పీవోసీ మిషన్లతో కాంటాలు నిర్వహించాలి

- మార్కెట్ అధికారులను ఆదేశించిన అడిషనల్ డైరెక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ ఈ-నామ్ వ్యవసాయ మార్కెట్‌లో కాంటాలు నిర్వహించే సమయంలో పీవోసీ(పాయింట్ ఆఫ్ సేల్), డివైజ్ మిషన్లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ మార్కెట్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో గురువారం రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ రవికుమార్‌తో పాటు వరంగల్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ డీడీఎం పద్మావతిలు, బీఎంవో వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్‌గోపాల్‌లోయా, కార్యదర్శి శంషీర్‌తో కలిసి మార్కెట్ యార్డును సందర్శించారు. మార్కెట్‌లో జరుగుతున్న కొనుగోళ్లను, సౌకర్యాలను పరిశీలించారు. ఈనెల 10న ఆంధ్రజ్యోతిలో 'మిర్చి కొనుగోల్‌మాల్..' అనే వార్త కథనానికి స్పందించిన అధికారులు మార్కెట్ యార్డు సందర్శనకు వచ్చినట్లు తెలిసింది. పీవోసీ మిషన్లను కాంటాలు జరుగుతున్న సమయంలో ఎందుకు వాడడం లేదని దడువాయి సురేందర్‌రెడ్డిని ప్రశ్నించడంతో ఆయన పీవోసీ మిషన్లు వాడడం లేదని, కాంటా వివరాలు చిట్టాబుక్కుల్లో రాస్తున్నామని సమాధానం ఇచ్చారు. దాంతో అడిషనల్ డైరెక్టర్ పీవోసీ మిషన్లు తప్పనిసరిగా వాడితే కచ్చితమైన తూకం వచ్చి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పి, పక్కనే ఉన్న మార్కెట్ అధికారులను వెంటనే పీవోసీ మిషన్‌లను తెప్పించి యార్డులో అమలు చేయాలని ఆదేశించారు.

ఈసందర్భంగా మిర్చి యార్డును పరిశీలిస్తూ రైతుల వద్దకు వెళ్లి మిర్చి ధర ఎలా పలుకుతుందని ప్రశ్నించడంతో వారు ఆవేదన వ్యక్తం చేసి, క్వింటాలుకు రూ.13వేలు మాత్రమే ధర పలుకుతుందని, గతేడాది రూ.25వేలు పలికినా ఈ సారి తక్కువ ధర పలుకుతుండడంతో తమకు తీరని నష్టం జరుగుతుందన్నారు. వరి కూడా పండించి తక్కువ ధరలకే ధాన్యం అమ్ముకుంటున్న తాము మాత్రం రూ.6వేలకు బయట కొనుగోలు చేసుకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి ధర తగ్గితే కోల్డ్‌స్టోరేజ్‌లు అందుబాటులో ఉన్నాయని, ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చునని, దానికి తోడు మిర్చికి రూ.2లక్షల వరకు మార్కెట్ శాఖ రుణాలు కూడా ఇస్తుందని రవికుమార్ రైతులకు వివరించారు. మార్కెట్ చెక్‌పోస్టులు ఎందుకు నడవడం లేదని ఆయన ఆరా తీశారు. మార్కెట్ యార్డులోని గోదాంలను, సరుకులను పరిశీలించిన అనంతరం మార్కెట్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్, అధికారులతో సమావేశం నిర్వహించారు.


మహబూబాబాద్ మార్కెట్ యార్డులో మిర్చి రైతులతో మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ రవికుమార్

ఈ సందర్భంగా మార్కెట్ అధికారులు మాట్లాడుతూ.. మార్కెట్‌లో సిబ్బంది లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పాత మార్కెట్ కార్యాలయ భవనం శిథిలమైందని, షెడ్లు కూడా ఏర్పాటు చేయాలని, యార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సౌకర్యాలు కల్పిస్తే మార్కెట్ ఆదాయం పెరుగుతుందని, అలాగే కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికి మార్కెట్‌లో సరుకులకు స్థలం సరిపోవడం లేదని, మార్కెట్‌ను అప్‌గ్రేడ్ చేయడం లేదని అడిషనల్ డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దాంతో ఆయన సిబ్బంది, సౌకర్యాల కోసం ప్రతిపాదనలు పంపించాలని, దాంతో సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

స్త్రీలను గౌరవించడం సంప్రదాయం

- మానుకోట జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మహిళలను గౌరవించుకోవడం భారతీయ సంప్రదాయమని, మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడు సమాజంతో పాటు దేశం కూడా అభివృద్ధి చెందుతుందని మానుకోట జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కోర్టులో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సురేష్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరు మహిళలను గౌరవించాలని చెప్పారు. అనంతరం సీనియర్ సూపరింటెండెంట్ శైలజను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి, ఏవో క్రాంతికుమార్, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆహ్మద్‌ఖాన్, టీఎస్‌సీపీఎస్ ఈయు రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె.మొబిన్ అహ్మద్, శివ, స్వరూప, నిరీక్షణ, ఝాన్సీ, స్వాతి, రుచిత, సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సురేష్

బరిలో 19 మంది

- తేలిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల లెక్క
- నామినేషన్లు ఉపసంహరించుకున్న ముగ్గురు
- 27న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉండే అభ్యర్థుల లెక్క తేలింది. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తయింది. ఇప్పటి వరకు మొత్తం 23మంది నామినేషన్లు వేశారు. పరిశీలనలో ఒకరి నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. గురువారం నామినేషన్ల ఉపసంహరణలో భాగంగా ముగ్గురు అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో ఇక 19మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానంగా ఉపాధ్యాయ సంఘాలతో పాటు బీజేపీ నుంచి కూడా టీచర్ ఎమ్మెల్సీ బరిలో ఉన్నారు. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రత్యక్షంగా పోటీ చేస్తుండగా, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ తమ అభ్యర్థులను బరిలో దించలేదు. ఇప్పటి వరకు ఎవరికి మద్దతు కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఈ రెండు పార్టీల మద్దతుపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తుండగా, ఈ నెల 27న పోలింగ్‌కు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

ఎమ్మెల్సీ బరిలో 19 మంది అభ్యర్థులు

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించగా, 23మంది అభ్యర్థులు 50సెట్ల నామినేషన్లను వేశారు. 11న జరిగిన పరిశీలనలో స్వతంత్ర అభ్యర్థి తుండు ఉపేందర్ నామపత్రాలపై సంతకం చేయనందున తిరస్కరణకు గురైంది. ఆ తర్వాత 22మంది అభ్యర్థులు మిగలగా, నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన గురువారం స్వతంత్ర అభ్యర్థులు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, బండారు నాగరాజు, జి.కోటిరెడ్డి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఇక 19మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో యూటీఎఫ్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, బీజేపీ నుంచి పులి సరోత్తంరెడ్డి, టీపీఆర్‌టీయూ నుంచి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ నుంచి పింగిళి శ్రీపాల్‌రెడ్డి, సీపీఎస్‌యూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామితో పాటు స్వంతత్ర అభ్యర్థులుగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సుందర్‌రాజ్, ఎల్.వెంకటేశ్వర్లు (ప్రజావాణి పార్టీ), అర్వ స్వాతి, కంటె సాయన్న, పన్నాల గోపాల్‌రెడ్డి, యేలె చంద్రమోహన్, చాలిక చంద్రశేఖర్, జంగిటి కైలాసం, జె.శంకర్, తలకోల పురుషోత్తంరెడ్డి, తాటికొండ వెంకటరాజయ్య, దామెర బాబురావు, బంక రాజులు బరిలో నిలిచారు. 19మంది అభ్యర్థుల్లో నల్గొండ జిల్లాకు చెందిన అర్వ స్వాతి ఒక్కరే మహిళ అభ్యర్థిగా ఉన్నారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఏడుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

27న పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు

ఈ నెల 27వ తేదీన ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనుంది. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికకు వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 12 కొత్త జిల్లాల్లో 191 మండలాల్లో 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 25,797మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషులు 15,483మంది, మహిళలు 10,314మంది ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా హనుమకొండ జిల్లాలో 5,215మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా సిద్దిపేట జిల్లాలో 166మంది ఉన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం నల్లగొండ కలెక్టరేట్‌కు బ్యాలెట్ బాక్సులను తరలించనున్నారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మార్చి8వ తేదీనాటికి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తికానుంది. నల్లగొండ కలెక్టర్ ఇలాత్రిపాఠి ఎన్నికల ప్రధాన అధికారి కాగా, అన్ని జిల్లాల్లో ఎన్నికల సహాయక అధికారులను నియమించారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మద్దతుపై అస్పష్టత

టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేస్తుండగా, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మాత్రం తమ అభ్యర్థులను బరిలో దించలేదు. 2019 ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీలు పోటీ చేయలేదు. పీఆర్‌టీయూ అభ్యర్థి పూల రవీందర్‌కు బీఆర్‌ఎస్ మద్దతు ప్రకటించింది. యూటీఎఫ్ అభ్యర్థికి సీపీఎంతో పాటు కాంగ్రెస్ పరోక్షంగా సహకరించింది. గతంలో నేరుగా మద్దతు ప్రకటించిన బీఆర్‌ఎస్.. అయితే ఈ ఎన్నికల్లో ఎవరికీ మద్దతు ఇవ్వకపోవటంతో గులాబీ కేడర్‌లో ఉత్కంఠగా మారింది. కాంగ్రెస్ కూడా ఇప్పటి వరకు నిర్ణయం ప్రకటించలేదు. టీపీసీసీ అధికార ప్రతినిధిగా ఉన్న జి.హర్షవర్ధన్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు మద్దతుగా వస్తున్నారు. మరో ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ నేతల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే బీజేపీ జెండాతో ఆ పార్టీ అభ్యర్థి ప్రచారం చేస్తుండటంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారుతుంది. ప్రధాన పార్టీలతో పాటు యూటీఎఫ్, పీఆర్‌టీయూ, టీపీఆర్‌టీయూ తదితర సంఘాలు కూడా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పలువురు స్వతంత్రులు కూడా టీజాక్, టీచర్ జాక్‌ల పేరుతో ఎన్నికల బరిలో తలపడుతున్నారు. మొత్తానికి ఎన్నికల బరిలో నిలిచేది ఎవరో తేలటంతో ఇక ఓట్ల వేటలో అభ్యర్థులు పడ్డారు.

హామీలు నెరవేర్చడంలో సర్కారు విఫలం

- సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది
- కాంగ్రెస్‌లోనూ అసమ్మతి మొదలు
- ఇప్పుడు ఎన్నికలొస్తే.. వంద సీట్లు గెలుస్తాం
- బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


బీఆర్‌ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని, దాంతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వస్తే బీఆర్‌ఎస్‌కు వంద సీట్లు వస్తాయని బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యాఖ్యలుచేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెల్లికట్టె గ్రామ శివారులో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, ఎమ్మెల్యేల్లోనూ అసమ్మతి పెరుగుతోందని, ఇప్పటికే 25మంది ఒక్కటయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందనడానికి ఇదే మొదటి సంకేతమన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రతీ నెల గ్రామాలకు రూ.250కోట్లు పైగా నిధులు విడుదలయ్యేవని, ప్రస్తుతం నిధులు రావడం లేదని, పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులను విడుదల చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశం నిర్వహించి బీసీ కులగణన పూర్తి చేశాం.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామంటూ చెప్పిన అబద్ధాల సీఎం రేవంత్ రెడ్డి కులగణన తప్పుల తడక కావడంతో, మళ్లీ సర్వే అంటూ దాటవేస్తున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆదాయం పడగొట్టి దోచుకుంటున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పాలకుర్తి నియోజకవర్గంలో 6 ఎంపీపీ, 6 జడ్పీటీసీ స్థానాలు బీఆర్‌ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ సమావేశంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు, బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ సోమేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, గాంధీనాయక్, శామకూరి ఐలయ్య, కాలు నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుమారు 500 బ్రాయిలర్ కోళ్ల ఖననం

- తొర్రూరు మండలంలో పూడ్చిన గుర్తుతెలియని వ్యక్తులు


తొర్రూరురూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ, ఇతర వైరస్‌ల కారణంగా బ్రాయిలర్ కోళ్లు మృత్యువాత పడుతున్నాయని, ఈ క్రమంలో చికెన్ తినేవిషయంలో జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని కంఠాయపాలెం-గుర్తూర్ గ్రామాల మధ్య చనిపోయిన బ్రాయిలర్ కోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఖననం చేయడం కలకలం రేపుతోంది. దారివెంట వెళ్లే వారు ఆ ఫొటోలను స్థానిక మీడియాకు అందజేశారు. తొర్రూరు మండలం కంఠాయపాలెం-గుర్తూర్ గ్రామాల మధ్య గుర్తుతెలియని వ్యక్తులు కొందరు గురువారం సుమారు 500వరకు చనిపోయిన బ్రాయిలర్ కోళ్లను గుంతతీసి పూడ్చారు. దీంతో ఆయా గ్రామాల వారు భయాందోళనకు గురవుతున్నారు. అసలు ఆ కోళ్లు ఎక్కడివి? స్థానిక పౌల్ట్రీ ఫాంలవా? లేదంటే ఇతర ప్రాంతాల వారు చనిపోయిన కోళ్లను ఇక్కడికి తెచ్చి పూడ్చారా? ఏమైనా వైరస్ కారణంగా మృతి చెందాయా? అనే అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక వెటర్నరీ అధికారి మాధవిని సంప్రదించగా.. తాము రోజూ స్థానిక పౌల్ట్రీలను పరిశీలిస్తున్నామని, ఇక్కడి కోళ్లఫాంలలో కోళ్లు మృత్యువాత పడినట్టు తమ దృష్టికి రాలేదని, ఖననం చేసిన విషయం గురించి ఆరాతీస్తున్నామన్నారు.


చనిపోయిన బ్రాయిలర్ కోళ్లు

సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్

మహబూబాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాజీ ఎంపీ, ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షకావత్‌కు ఎంపీలతో కలిసి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీతారాంనాయక్ మాట్లాడుతూ.. జగదాంబ మాతా అనుగ్రహంతో బంజార సమాజంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో 1739లో ధర్మిణిబాయి-భీమానాయక్‌లకు గొల్లాల దొడ్డిలో శ్రీసేవాలాల్ మహారాజ్ జన్మించినట్లు చెప్పారు. చిన్నతనం నుంచే సేవాభావం కలిగి శాఖాహారిగా, బ్రహ్మచారిగా, బంజారాలను సన్మార్గంలో నడుపుటకు తాను ఒక ప్రయోగశాలగా మారి జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన యుగపురుషుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. 2024 అక్టోబరు 5న ప్రధాని నరేంద్రమోదీ మహారాష్ట్రలోని పౌరదేవిలో ఉన్న దివ్యక్షేత్రం జగదాంబ మాత, సంత్ శ్రీసేవాలాల్, రాంరావు మహారాజ్ స్థలాన్ని సందర్శించి సభలో బంజారాల వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వం, వీరయోధుల కథలు, ఆధ్యాత్మిక గురువుల సేవలను ప్రపంచానికి పరిచయం చేయడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నట్లుచెప్పారు. కార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్, ఎంపీలు డీకే.అరుణ, నగేష్, రఘునందన్ రావు, రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, రవినాయక్ పాల్గొన్నారు.


ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షకావత్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎంపీ సీతారాంనాయక్

పిచ్చికుక్కల దాడిలో బాలుడికి గాయాలు



రేగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పిచ్చి కుక్కల దాడిలో ఓ బాలుడు గాయపడిన సంఘటన భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎడ్ల తిరుపతి-స్రవంతి దంపతుల రెండేళ్ల కుమారుడు ఆరుబయట ఆడుకుంటుండగా రెండు కుక్కలు కరిచాయి. బాలుడు ఏడుస్తుండటంతో తల్లిదండ్రులు బయటకు చూడగా కుక్కలు దాడి చేస్తున్నాయి. వాటిని తరిమికొట్టిన తల్లిదండ్రులు అతడిని భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కంటైనర్ దవాఖానా అప్పగింత

కన్నాయిగూడెం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్‌లో కంటైనర్ ఆరోగ్య ఉప కేంద్రం పూర్తయ్యింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ కింద ఈసీఎల్ కంపెనీ దీన్ని ధారదత్తం చేసింది. ఈ దవాఖానను డీఎంహెచ్‌వో గోపాలరావుకు గురువారం అప్పగించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్, మెడికల్ ఆఫీసర్ అభినవ్ పాల్గొన్నారు.


కంటైనర్ ఆసుపత్రి వద్ద అధికారులు

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీ రకం)	2109	2100
పల్లికాయ (సూక)	6410	4600
పల్లికాయ (పచ్చిది)	4900	3100
కందులు	7160	5540
పెసళ్లు	6422	5645
పత్తి	6900	5800
పసుపు (కాడి)	7677	6425
పసుపు (గోల)	-	-
తేజ మిర్చి	14000	9000
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	16000	11500
ఎల్లో మిర్చి	-	-
యూఎస్341	13550	11500
దేశీ ఏసీ	-	-
దీపిక	16300	15245
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6500	3000

\- వరంగల్ వ్యవసాయం



WANTED
★ Wanted PRO'S/Agnets for MBBS, B.Tech abroad admissions. Contact : 8121554649
AJW-3281

PLOTS FOR SALE
★ G.V.Infra Projects ఆలేరులో నేషనల్ హైవే రోడ్ నుండి 1కి.మీ. దూరంలో Layout వెంచర్ కలదు. గజం : 10,000/-. సంౘ్రః 8790458767, 7287013905
AJW-226209

వాచ్‌మెన్ కావలెను
★ వాచ్‌మెన్ కావలెను. భార్యా భర్తలైన పరవాలేదు. వయస్సు : 50 సం॥ల లోపు ఉండాలి. రూం సౌకర్యం కలదు. స్టేషన్ రోడ్, వరంగల్. సం॥ప్ర॥ 9849018258, 8106307480
AJW-5768

HOUSE FOR SALE
★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గల హైవే వద్ద ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సం॥ప్ర॥ 7660008666, 8309035091.
AJW-27732

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్‌లోని షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. జీతం : 12000-16000 సం॥ప్ర॥ 9000463426
AJW-226393

TO - LET
★ హన్మకొండ కాకాజి కాలనీ, వీణా మెడికేర్ ఎదురుగా మెయిన్ రోడ్‌కు 25x12 Feets గల షట్టర్ కిరాయికి ఇవ్వబడును. వివరాలకై సం॥ప్ర॥ 8341436060
AJW-226482

SERVICES
★ కపిల్ చిట్స్ లో బ్రోకెన్ చిట్స్ కలవు. ష్యూరిటీ పెట్టి స్పాట్ క్యాష్ ఇప్పించబడును ఆసక్తి గల వారు సంప్రదించండి : 8790379618
AJW-5767

కిరాయికి ఇవ్వబడును
★ ఎక్సైజ్ కాలనీలో 2BHK 2000చ॥గ॥ Car Parking గల ఇల్లు ఫ్యామిలికి మాత్రమే అద్దెకు ఇవ్వబడను. DIG Banglow ఎదురుగా. సం॥ప్ర॥ 9848038142
AJW-14300

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి


ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు **రూ. 250/-** మాత్రమే. అదనపు లైనుకు **రూ. 45/-**
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

3+2 స్కీం కలదు

మేడారంలో మినీ వైభవం

- చిన్నజాతరకు పోటెత్తుతున్న భక్తజనం
- రద్దీగా మారిన తల్లుల గద్దెల ప్రాంగణం
- భక్తులకు సౌకర్యాలు కల్పించిన అధికారులు


స్నాన ఘట్టాల వద్ద పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు


గద్దెల వద్ద పూనకాలతో ఊగుతున్న భక్తులు


ఎదురుకోడి మొక్కులు సమర్పిస్తున్న భక్తురాలు


ఎత్తు బెల్లం(బంగారం)తో వస్తున్న భక్తురాలు

తాడ్వాయి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : చిన్నజాతరకు జనం పోటెత్తుతున్నారు. వనదేవతల ప్రాంగణాలు సందడిగా మారుతున్నాయి. మేడారం మినీ జాతర రెండో రోజైన గురువారం కూడా వైభవంగా జరిగింది. బుధవారం మండమెలిగె పండుగతో ప్రారంభమైన ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలొస్తున్నారు. గురువారం సుమారు 4లక్షల మంది వనదేవతలను దర్శించుకున్నారని అధికారులు తెలిపారు. భక్తులు ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి ఒడ్డున ఉన్న కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం సమ్మక్క-సారలమ్మలకు జేజేలు పలుకుతూ డోలు వాయిద్యాల మధ్య గద్దెల వద్దకు చేరుకున్నారు. క్యూలైన్ల ద్వారా తల్లులను దర్శించుకున్నారు. ఎత్తు బంగారం (బెల్లం)తోపాటు పూలు, పండ్లు, పసుపు కుంకుమ, చీర, సారె, కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మినీ జాతరకు తరలొచ్చినే భక్తజనంతో మేడారం గ్రామ పరిసరాల్లోని అటవీ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. తాడ్వాయి రహదారి వెంట శివరాంసాగర్ పరిసరాలు, చింతల్ క్రాస్‌రోడ్డు, ఆర్‌టీసీ బస్టాండ్, చిలకలగుట్ట, కన్నెపల్లి పరిసర ప్రాంతాల్లో వారు విడిది చేస్తున్నారు.

భక్తులకు పోలీసుల జాగ్రత్తలు

మేడారం చేరుకున్న భక్తులను పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ పలు జాగ్రత్తలు చెబుతున్నారు. వనదేవతలను దర్శించుకున్న వారు వెనువెంటనే బయటకు వెళ్లిపోవాలని, ఆ ప్రదేశాన్ని ఖాళీ చేసి మిగతా వారికి కూడా అవకాశం కల్పించాలని మైకుల ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. వనదేవతలను దర్శించుకొనే సమయంలో రద్దీ కారణంగా దొంగతనాలు జరుగుతున్నాయని, భక్తులు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.


గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


జాగరణ అనంతరం గుడులకు వెళ్తున్న పూజారులు

24గంటల వైద్య సేవలు.. ముమ్మరంగా పారిశుధ్య పనులు

చిన్నజాతర సందర్భంగా మేడారంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. షిఫ్టుల వారీగా 24 గంటలూ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. గురువారం వరకు 1,260 మందికి వైద్య సేవలు అందిచినట్లు డాక్టర్లు తెలిపారు. అత్యవసర వైద్యం సైతం ఈ శిబిరంలో అందుబాటులో ఉందన్నారు. మొత్తం 22 మంది సేవలు అందిస్తున్నారని, 180 రకాల మందులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మేడారం మినీ జాతర సందర్భంగా డీపీవో దేవరాజ్ పర్యవేక్షణలో కార్మికులు పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎప్పటికప్పుడు జాతర పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. 400 మంది పారిశుధ్య కార్మికులు మేడారంలో నిరంతరంగా విధులు నిర్వర్తిస్తున్నారు. గద్దెల పరిసరాలను ఎప్పటికప్పుడు నీటితో శుభ్రం చేస్తూ భక్తులు వదిలిన వ్యర్థాలను తొలగిస్తున్నారు.

భక్తులకు భగీరథ నీరు

సమ్మక్క- సారలమ్మల మినీ జాతర భక్తులకు మిషన్ భగీరథ అధికారులు తాగు నీరు అందుబాటులో ఉంచారు. క్యూలైన్లతోపాటు జాతర పరిసరాల్లో ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. సుమారు 30వేల మందికి తాగునీటిని అందించినట్లు అధికారులు తెలిపారు. పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు సేవలు అందించారు.

జాగరణ అనంతరం..


బుధవారం మండమెలిగె కార్యక్రమంలో భాగంగా పూజారులు బుధవారం రాత్రి గద్దెల వద్ద జాగరణ చేశారు. గురువారం ఉదయం ఆ కార్యక్రమం ముగియగా.. రాత్రంతా గద్దెల ప్రాంగణంలో జాగరణ చేసిన పూజారులు ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య ఆధ్వర్యంలో తెల్లవారుజామున డోలు వాయిద్యాల మధ్య సమ్మక్కను మేడారంలోని గుడికి చేర్చారు. ప్రధాన పూజారి కాకా సారయ్య ఆధ్వర్యంలో సారలమ్మను కన్నెపల్లి గుడికి చేర్చారు. ఈ ఘట్టం అత్యంత కనులపండువగా జరగ్గా.. భక్తులు వారు నడుస్తుండగా సాగిలపడి సంతుపట్టారు.

5 వేల మంది ఆర్టీసీ ప్రయాణం

మేడారం మినీ జాతరకు తరలివస్తున్న భక్తులకు టీజీఆర్టీసీ సేవలు అందిస్తోంది. భక్తులను మేడారం తీసుకొచ్చి తిరిగి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఈ రెండు రోజుల్లో సుమారు 100 బస్సు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది.

వనదేవతలకు మంత్రి సీతక్క మొక్కులు

మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మలను రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గురువారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని తల్లులను వేడుకున్నానని ఆమె తెలిపారు.


మేడారంలో వన దేవతల దేవస్థానం వ్యూ

ప్రళయాల నుంచి కాపాడింది వనదేవతలే : మంత్రి సీతక్క


మేడారంలో మాట్లాడుతున్న సీతక్క

తాడ్వాయి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం పరిసరాల్లో వచ్చిన ప్రళయాల నుంచి ప్రజలను కాపాడింది వన దేవతలేనని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. వనదేవతలను దర్శించుకున్న అనంతరం ఆమె గద్దెల ప్రాంగణంలో మాట్లాడారు. ఎక్కడా లేని ప్రళయాలు మేడారంలో వనదేవతలను తాకే వరదలు, తాడ్వాయి అడవుల్లో టోర్నడో వంటి రాక్షస గాలి, మేడారం కేంద్రంగా భూకంపం వంటి ప్రమాదకర ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అయినా ప్రజలు, భక్తులకు ఎలాంటి హాని కలుగలేదంటే అది వనదేవతల అనుగ్రహమే అని అన్నారు.

రాయల్టీ ఫీజు రగడ

- స్టోన్ క్రషర్స్ యజమానుల సమ్మె బాట • ఉపాధి కోల్పోనున్న కార్మికులు
- సరైన మైనింగ్ పాలసీ తయారు చేయాలని యజమానుల డిమాండ్

హనుమకొండ కలెక్టరేట్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మైనింగ్ పాలసీపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేస్తుండటంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టోన్ క్రషర్స్ యజమానులు ఈ నెల 12వ తేదీ నుంచి సమ్మె బాట పట్టారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్మిషన్ ఉన్నప్పటికీ తనిఖీలు, నోటీసులు ఇస్తుండటంతో విసిగిపోయిన క్రషర్ యజమానులు.. సమ్మెకు దిగారు. సమ్మెబాటతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రషర్‌లలో పనిచేసే వందలాది మంది కూలీలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. 25 ఏళ్ల నుంచి క్రషర్‌లను లీజుకు తీసుకుని నడుపుకుంటున్న తమపై అక్రమంగా జరిమానాలు విధిస్తున్నారని యజమా నులు సమ్మెబాట పట్టారు. ప్రతీ యేటా రాయల్టీ ఫీజు హెక్టార్‌కు రూ.లక్ష ప్రభు త్వానికి కడుతున్నామని, అలాగే 80శాతం కంకరను ప్రభుత్వ పనులకే సరఫరా చేస్తున్నామని, 80శాతానికి కాంట్రాక్టర్ బిల్లు నుంచి రాయల్టీ చార్జీలు కట్‌చేసి మైనింగ్ జమ చేస్తున్నామని క్రషర్స్ యాజమానులు అంటున్నారు.



జిల్లాలోని ఓ క్రషర్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

సమ్మెకు దారితీసిన రాయల్టీ ఫీజు

రాయల్టీ (సీనరేజి)ఫీజు కాంట్రాక్టర్ దగ్గర లేదా క్రషర్ యజమానుల దగ్గర ఎవరో ఒకరి దగ్గర మాత్రమే ప్రభుత్వం వసూలు చేయాలి. ప్రభుత్వ పనులకు సంబంధించిన రాయల్టీ చార్జీలు కూడా మైనింగ్ శాఖకు క్రషర్ యజమానులు చెల్లించాలి. మైనింగ్ శాఖకు ప్రభుత్వ పనులకు సంబంధించిన రాయల్టీ ఫీజు క్రషర్ యజమానులు కట్టడం భారంగా ఉందని క్రషర్ యజమానులు సమ్మెకు దిగారు. అలాగే 25 ఏళ్లుగా ఉన్న లీజులను ఇప్పుడు ఈటీఎస్ విధానం ద్వారా సర్వే చేసి ఇప్పుడున్న రేటు ప్రకారం ఇష్టారాజ్యంగా జరిమానా వేసినట్లయితే గతంలో మైనింగ్ డిపార్ట్‌మెంట్ ఏం చేసిందనేది క్రషర్ యజమానులు అంటున్నారు. ఆన్‌లైన్ సర్వే చేసి కోట్లరూపాయలు జరిమానా వేస్తున్నారని, ప్రభుత్వం సరైన మైనింగ్ పాలసీ తయారుచేస్తే ప్రభుత్వం ఎలా చెబితే అలా నడుచుకుంటామని క్రషర్ యజమానులు అంటున్నారు. డీజీపీఎస్ ఈటీఎస్ సర్వే, మైనింగ్ విధానం, సీనరేజీ ఫీజు, పర్మిట్ ఫీజు,

సమ్మెబాట పట్టొద్దు

మైనింగ్ జిల్లా ఇన్‌చార్జ్ ఏడీ రవిశంకర్

క్రషర్స్ యజమానులు సమ్మె బాట పట్టొద్దు. యజమానుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి మైనింగ్ శాఖ తరఫున ప్రభుత్వాన్ని కోరుతాం. సమ్మె చేస్తే వందలాది మంది నిరుపేద కార్మికులు రోడ్డున పడతారు. ప్రభుత్వం తప్పకుండా క్రషర్ యజమానుల సమస్యలు పరిష్కరిస్తుంది.

బంజారాల మహారాజు.. సేవాలాల్

- లంబాడాల స్థితి గతులను మార్చిన సంస్కర్త
- దేవుడిగా కొలుస్తూ ఏటా ఉత్సవాల నిర్వహణ
- నేటి నుంచి జయంత్యుత్సవాలు.. బోగ్‌భండారోతో షురూ
- ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధుల పెంపు
- ఆప్షన్ హాలిడే ఉన్నా అధికారుల్లో కోడ్ భయం

నెహ్రూ సెంటర్ (మహబూబాబాద్ జిల్లా) ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సంచార జాతులుగా ఉన్న వనవాసీలను స్థిర నివాసులుగా మార్చి విద్య, వైద్య, వ్యవసాయం, సంస్కృతి, సంప్రదాయం, పశుపోషణ లాంటి అంశాలపై అవగాహన కల్పించి ధర్మం వైపు నడిపించిన మహనీయుడిగా బంజారాల మనుసుల్లో మహరాజుగా నిలిచారు సేవాలాల్. గిరిపుత్రుల దిశ, దశను చూపి బంజారాల విశిష్టతలను తెలియజేసేలా.. జాతి ఔన్నత్యాన్ని ప్రపంచాన్ని చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆయన ఇతర కులాలలకు కూడా ఆదర్శంగా నిలిచారు. అందుకే ఆయన్ను బంజారాలు తమ ఆరాధ్య దైవంగా భావించి ఆయన జయంతిని పండుగలా జరుపుకొని కొలుస్తారు. 1739 ఫిబ్రవరి 15న ఏపీలోని అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో భీమానాయక్-ధర్మిణి బాయ్ దంపతులకు జన్మించారు సేవాలాల్ మహారాజ్ జయంతిని శుక్రవారం బంజారాలు జరుపుకోనుండగా.. నేటి బోగ్‌భండారోతో అధికారిక జయంత్యుత్సవాలు ప్రారంభం కానున్నాయి.

నేడు బోగ్ భండారో కార్యక్రమాలు

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహిసూ.. నిధులు మంజూరు చేస్తూ వచ్చేది. కాంగ్రెస్ సర్కారు కూడా అదే ఆనవాయితీని కొనసాగిస్తోంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల, గ్రామ, తండాల్లో సేవాలాల్ 286వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బోగ్ భండారో కార్యక్రమాలు నిర్వహించి.. నైవేద్యం, ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ.. భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహిస్తారు. అందులో భాగంగానే జిల్లాలో కుల, ప్రజా సంఘాలు సేవాలాల్ జయంత్యుత్సవాల నిర్వహణకు సన్నద్ధమవుతున్నారు. అయితే ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఈ జయంత్యుత్సవానికి ప్రభుత్వం రెండేళ్లుగా అప్షన్ హాలీ డే ప్రకటించింది.



ఈసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో అధికారులు ఉత్సవాల్లో పాల్గొనక పోవచ్చన్న చర్చ జరుగుతోంది.

ఉత్సవ నిర్వహణకు పెరిగిన నిధులు

సేవాలాల్ మహారాజ్ జయంతిని 11 ఏళ్లుగా ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ.. ఖర్చులకు నిధులను ఇస్తున్నాయి. గతేడాది డోర్నకల్ నియోజకవర్గానికి రూ.4.30లక్షలు, మహబూబాబాద్ నియోజకవర్గానికి రూ.4.10లక్షలు మంజూరు అయ్యాయి. ఈ ఏడాది ఆ నిధులను పెంచుతూ డోర్నకల్ నియోజకవర్గానికి రూ.8.60లక్షలు, మహబూబాబాద్ నియోజకవర్గానికి రూ.8.20వెరసి జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు రూ.16.80లక్షలు మంజూరు చేశారు. గతేడాది కంటే ఈ ఏడాది రెట్టింపు నిధులు మంజూరు కావడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ధర్మం వైపు నడిపిన మహనీయుడు

హట్యానాయక్, సామాజిక కార్యకర్త, మహబూబాబాద్



సంచార జాతులుగా ఉన్న లంబాడాలను శ్రీసంత్‌సేవాలాల్ మహారాజ్ నీతిని జాయితీతో ఉండాలని ప్రభోదించి, ధర్మం వైపు నడిపించారు. ఆయన చూపిన మార్గంతో లంబాడ గిరిజనులు స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకుని స్వయం పోషక తండాలుగా చేసుకోగలిగాం. నేడు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు రాజకీయల్లో రాణిస్తున్నాం.

సెలవు దినంగా ప్రకటించాలి

బాలాజీనాయక్, టీఎల్‌హెచ్‌పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు



సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి. గిరిజనుల కోరిక మేరకు ప్రస్తుత ప్రభుత్వం ఆప్షనల్ హాలిడే ప్రకటించడం హర్షణీయం. గాంధీ, అంబేద్కర్ జయంతుల రోజున సెలవు ఉన్నట్టే లంబాడీలను చైతన్య పరిచిన సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున శాశ్వత సెలవు దినంగా ప్రకటించాలి.

సేవాలాల్ జయంతికి నిధులు మంజూరు

దేశీరాంనాయక్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, మానుకోట



గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గతేడాది కంటే ఈ ఏడాది రెట్టింపు నిధులు మంజూరయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలకు రూ. 16.8 లక్షలు ఇచ్చారు. డీఆర్‌డీఏ నుంచి ఒకరు, పశు సంవర్ధకశాఖ నుంచి ఒకరు ఈ వేడుకలను పర్యవేక్షిస్తారు. ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలు కమిటీ చైర్మన్లుగా ఉండి, వారు సూచన మేరకు ఉత్సవాలు జరుగుతాయి.

హింస నుంచి అహింస వైపు ఇలా..

బంజారాలు వివిధ రాజ్యాలకు యుద్ధ సామగ్రిని చేరవేస్తూ.. సంచార జీవులుగా జీవనం సాగిస్తుండే వారు. ఆ క్రమంలో బ్రిటీష్ పాలకుల మతప్రచారం వల్ల బంజార సమాజం తీవ్ర ఇబ్బందులతో ప్రమాదంలో పడింది. బంజారా జాతి చెల్లాచెదురై కొండాకోనల్లో ఆత్మరక్షణ కోసం తలదాచుకుంది. ఈ క్రమంలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించటానికి సేవాలాల్ మహరాజ్ జగదాంబమాత అనుగ్రహంతో దైవ స్వరూపుడిగా అవతరించాడని వారి నమ్మకం. బంజారాలు సంచారం చేయకూడదు, స్థిర నివాసాలు ఏర్పడుచుకొని.. అక్కడే వ్యవసాయం చేయాలని పశు, ప్రకృతిపై ఆరాధన చేయాలని, ఆచార సంప్రదాయాలను గౌరవించాలని, మద్యపానం, దూమపానం వలన కలిగే నష్టాలపై చైతన్యం కలిగించి, దారి దోపిడీలను, హింసా అలవాట్లు వదిలి అహింస వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడుతూ ఏటా ఫిబ్రవరి 15న ఆయన్ను స్మరించుకుంటారు.

ప్రేమ ఎంత మధురం

నేడు ప్రేమికుల దినోత్సవం

- నాడు కాగితాలపై లేఖలు.. నేడు సెల్‌ఫోన్లలో పలకరింపులు
- లవ్ జర్నీలో మారుతున్న ట్రెండ్
- సాంకేతికతో పాటే పెరుగుతున్న అనర్థాలు

హనుమకొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రెండక్షరాల పదం ప్రేమ.. రెండు హృదయాల స్పందన ప్రేమ.. చెదిరిపోని మధుర జ్ఞాపకం ప్రేమ.. నీకు నేనున్నానని తోడుగా నిలిచేది ప్రేమ.. కష్టసుఖాల్లో వెన్నంటి ఉండేది ప్రేమ. అలాంటి స్వచ్ఛమైన, మధురమైన ప్రేమకు గుర్తుగా జరుపుకునేదే వాలెంటైన్స్ డే. సాధారణ రోజుల్లో ప్రేమికులు ఎన్ని బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నా.. ఎన్ని ప్రేమ సందేశాలను పంపుకున్నా ప్రేమికుల రోజున ఇచ్చే కానుక, చెప్పుకొనే ఊసులకుండే ప్రత్యేకతే వేరు. వినూత్నమైన రీతిలో ప్రేమను వ్యక్తీకరించడానికి ప్రయత్నిస్తుంటారు. అయితే పూర్వకాలంలో ప్రేమికులు తమ ప్రేమ సందేశాలను పావురాల ద్వారా పంపేవారట. ఆ తర్వాత లేఖల ద్వారా తమలో ఉన్న ప్రేమను వ్యక్తీకరించే వారు.. కానీ ఇప్పుడు ఆ లవ్‌జర్నీ ట్రెండ్ మారుతోంది. సెల్‌ఫోన్లు వచ్చాక ఆ లేఖలు మాయమయ్యాయి. మెస్సేజ్‌ల రూపంలోనే భావాలు వ్యక్తీకరిస్తున్నారు. వాట్సాప్‌లో చాటింగ్ రూపంలోనో లేదా, సందేశాల ద్వారానో, గుండె లోతుల్లోని ప్రేమను గంటల తరబడి పంచుకుంటున్నారు. పరస్పరం ఇచ్చే గిఫ్టులకు కూడా మొబైల్‌లే వేదికలవుతున్నాయి. రెండు, మూడు రోజులుగా వరంగల్ నగరంలో సోషల్ మీడియా వేదికగా వాలంటైన్స్ వీక్‌కు సంబంధించిన పోస్టులు, రీల్స్ వైరల్ అవుతున్నాయి. చాలామంది హార్ట్ సింబల్‌తో ఉండే వివిధ గిఫ్టులను తమ ప్రియమైన వారి కోసం కొనుగోలు చేస్తుండగా.. మరికొందరు తమ ప్రేమనంతా కరిగించి పోతపోసినట్టుగా స్వయంగా బహుమతులు తయారు చేసి ఇస్తుంటారు. ఇలా నగరంలోని పలు గిఫ్టుషాపులు సందడిగా మారాయి. అలాగే వాలెంటైన్స్ డేను ప్రేమ వివాహాలు చేసుకున్న వారు ప్రత్యేకంగా జరుపుకొనేందుకు సిద్ధమవుతున్నారు. ప్రేమ పెళ్లి చేసుకుని భార్యాభర్తలుగా ఎంతో అన్యోన్యంగా ఉండే జంటలు ఈ తరం ప్రేమికులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రేమికుల రోజు ఎలా వచ్చిందంటే..

క్రీస్తు పూర్వం 270లో రోమ్ దేశంలో వాలంటైన్ అనే ప్రవక్త యువతకు ప్రేమ సందేశాలు ఇవ్వడం, ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం చేసేవాడు. ఆ సమయంలో రోమ్‌ను పాలిస్తున్న చక్రవర్తి క్లాడియస్ కుమార్తె వాలంటైన్ అభిమానిగా మారడంతో భయపడిన చక్రవర్తి.. యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడన్న నెపంతో వాలెంటైన్‌కు మరణశిక్ష విధించి ఫిబ్రవరి 14న ఉరి తీయించాడు. ఈ ఘటన జరిగిన రెండు దశాబ్దాల తర్వాత అప్పటి పోప్ గెలాసియస్ వాలెంటైన్ మరణించిన రోజును ప్రేమికుల రోజుగా ప్రకటించారు. అప్పటి నుంచి ఖండాంతరాలను దాటుకుని ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు లవర్స్ డే జరుపుకొంటున్నారు.

భయం మధ్య పలకరింపులు

సాధారణంగా ప్రేమికులు తరుచూ పార్కులు, కాఫీ షాపులు, గుడి ప్రాంగణాల్లో కలుసుకుంటూ ఉంటారు. అలా నగరంలోని పలు పార్కులు, స్థలాల్లో కబుర్లు చెప్పుకొంటూ జంటలు కనిపిస్తుంటాయి. అయితే ప్రేమికుల రోజున మాత్రం వారు భయం మధ్య పలకరించుకునే పరిస్థితి వస్తోంది. ప్రేమికుల దినం పాటించడం మన దేశ ఆచారం కాదనే కొన్ని సంఘాల వారు లవర్స్‌డే రోజు ఎక్కడైనా ప్రేమజంటలు కనిపిస్తే అక్కడికక్కడే పెళ్లి చేస్తుంటారు. వరంగల్ నగరంలో గతంలో ఇలా ఒత్తిడి చేసి మరీ పెళ్లిళ్లు చేసిన ఉదంతాలున్నాయి. దీంతో ప్రేమ జంటలు వీలైనంత మేరకు వారికంట పడకుండా జాగ్రత్త పడుతుంటారు. నగరంలోని హనుమకొండ పబ్లిక్‌గార్డెన్, వరంగల్‌లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ తదితర లవర్స్ పార్క్‌లో గతంలో ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి.

మైనర్లూ జాగ్రత్త

ప్రస్తుతం సాంకేతికత ప్రభావం ఎంతగా పెరిగిందో.. దాని వల్ల జరుగుతున్న దుష్ప్రభావాలు కూడా అంతే పెరిగాయి. సామాజిక మాధ్యమాల ప్రభావంతో మైనారిటీ కూడా తీరకముందే అబ్బాయిలు, అమ్మాయిలు.. తెలిసీ తెలియని వయసులో ఆకర్షణకు గురవుతున్నారు. ప్రేమ మోజులో కష్టాలు కొనితెచ్చుకుంటున్నారు. ఇటీవలి కాలంలో నమోదవుతున్న పోక్సో కేసుల్లో చాలావరకు ఇలాంటివే ఉంటుండటం గమనార్హం. చాలాసందర్భాల్లో 16 నుంచి 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాలికలు మోసపోతున్నారు. ప్రేమ, జీవితంపై సరైన అవగాహన లేని సమయంలో కొందరు ప్రేమలో పడుతుండగా.. కొందరు యువకులు అమ్మాయిలతో పరిచాయాన్ని పెంచుకుని మాయమాటలతో యువతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. స్మార్ట్‌గా వల విసిరి చాటింగ్‌లతో ముగ్గులోకి దింపి అవసరం తీరాక మొహం చాటేస్తున్నారు. ఈ స్నేహం, ప్రేమ ముసుగులో జరుగుతున్న దారుణాన్ని తెలుసుకోలేక అమాయకులైన అమ్మాయిలు నిండా మునుగుతూ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులను మనోవేదనకు గురిచేస్తున్నారు. చివరకు పోలీసుస్టేషన్, కోర్టు మెట్లెక్కి బోరున విలపిస్తూ జరిగిన మోసాన్ని తలుచుకుంటూ బాధపడుతున్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఇలాంటి పలు సంఘటనలు జరిగాయి. అయితే ప్రేమ అనేది ఎంతో పవిత్రమైనదని, దాన్ని అర్థం చేసుకోగలిగే వయసులో ప్రేమలో పడితే ఆ కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని నిపుణులు చెబుతున్నారు. అందుకే జీవితంపై ఓ అవగాహనతో ఉండాలని పేర్కొంటున్నారు.



బాధితులకు భరోసా

అమాయకత్వం వల్ల ప్రేమపేరుతో మోసపోయినా, తద్వారా లైంగిక వేధింపులకు గురైన బాధిత యువతలకు భరోసా కేంద్రం ఆసరానిస్తున్నది. వరంగల్ పాత సెంట్రల్ జైలుకు ఎదురుగా గల ఈ కేంద్రం పోక్సో చట్టం కింద నమోదైన కేసులకు సంబంధించిన బాధిత యువతులను ఆదుకుంటోంది. ప్రేమపేరుతో లైంగిక దాడికి గురై మోసపోయిన యువతలకు సంబంధించి వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు తదుపరి విచారణ వరకు వీరికి అండగా ఉంటోంది. ఈ భరోసా కేంద్రం బాధిత మహిళలకు మొదట మానసికంగా ధైర్యాన్ని ఇస్తుంది. ఆ తర్వాత శారీరంగా వారికి తగిన వైద్యం చేయించేందుకు, ఆర్థికం ఇబ్బందులను తట్టుకునేలా చూడడానికి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని విడతల వారిగా అందిస్తుంది. భరోసా కేంద్రంలో ఒక మహిళా సీఐ ఇన్‌చార్జ్‌గా ఉండగా న్యాయవాది, డాక్టర్, ఏఎన్ఎం, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, తదితరులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

చిక్కబడుతున్న చింతలగట్టు

● తల్లుల నామస్మరణతో మార్మోమోగిన వనం ● వనదేవతలకు జనం మొక్కులు

● రద్దీగా అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలు ● దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు


వన దేవతల గద్దెల వద్ద భక్తజనం

గూడూరు, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీల ఆరాధ్యదైవం.. కోరిన వారికి కొంగుబంగారమైన వన దేవతలు.. చింతలగట్టు.. వట్టివాగు సమ్మక్క-సారలమ్మ జాతరలోని గద్దెలను అధిష్ఠించడంతో మినీ జాతర తారస్థాయికి చేరింది. రెండోరోజు గురువారం కూడ భక్తకోటితో పులకరించిపోయింది. భక్తులు తని వితీర దర్శనం చేసుకున్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. తమ కోరికలను వనదేవతలకు విన్నవించుకున్నారు. మళ్లీ వచ్చే మహాజాతరకు వస్తామని మొక్కుకున్నారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవింద రాజులు, నాగులమ్మ, జంపన్నలకు ఏకకాలంలో మొక్కులు చెల్లించుకునే అవకాశం అందుబాటులోకి రావడంతో భక్తుల ఆనందానికి అవధుల్లేకుండ పోయాయి. దేవతలను దర్శించుకోవడంలో భక్తులు పోటీపడ్డారు. క్యూలైన్‌లో నిరీక్షణ.. వన దేవతల దర్శనానికి గంట నుంచి రెండు గంటలపైగా పడుతుంది. క్యూలైన్‌లు అన్ని కూడా భక్తులతో నిండిపోయాయి. గద్దెల ప్రాంగాణం కిక్కిరిసిపోయింది. గురువారం కావడంతో ఎక్కువ మంది భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు తరలివచ్చారు. ప్రశాంతంగా జాతర జరుగుతుండడంతో అధికారులు, జాతర కమిటీ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.


వట్టివాగు సమ్మక్క, సారలమ్మ జాతరలో క్యూలైన్‌లో నిలుచున్న భక్తులు

కాగా, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కొమ్మాల్, బీరం శ్రీపాల్‌రెడ్డి, గడీల రమేష్, పద్మ, అర్రెం వీరస్వామి, చంటిస్వామి, రసూల్ తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు.


మొక్కులు చెల్లించుకుంటున్న ఎమ్మెల్యే మురళీనాయక్

అలాగే మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. సుమా రు గంటపాటు వనదేవతల గద్దెల చుట్టు తిరుగుతూ.. చీరెసారె.. పసుపు, కుంకుమలను సమర్పించుకున్నారు. నియోజకవర్గ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ఖాసీం, మాజీ ఎంపీపీ బానోత్ సుజాతమోతీలాల్, మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు బోడ కిషన్, మూడ్ మోహన్, సుధాకర్‌రావు, నాయకులు సంపత్ రావు, బెజ్జం రమేష్ పాల్గొన్నారు.

వందపడకల ఆస్పత్రి నిర్మాణాన్ని చేపట్టాలి


సమావేశంలో పాల్గొన్న లెఫ్ట్ పార్టీల నాయకులు

తొర్రూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : తొర్రూరులో పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం కోసం మంజూరైన వందపడకల ఆస్పత్రి భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు తమ్మెర విశ్వేశ్వరరావు, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ అన్నారు. గురువారం తొర్రూరులో లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఆస్పత్రి అనుమతుల కోసం లెఫ్ట్ పార్టీలు నిరంతరం పోరాటం చేశాయన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ భిక్షపతి, వీరన్న, యాకూబ్, మహేందర్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లును నియమిస్తూ రాష్ట్ర సహా ఎన్నికల అధికారి గీతామూర్తి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. కేసముద్రం మండల కేంద్రానికి చెందిన వెంకటేశ్వర్లు 1985లో స్వయం సేవక్‌గా చేరి 1992లో ఏవీవీ జూనియర్ కళాశాల ఏబీవీపీ కార్యదర్శిగా, 1994లో కేసముద్రం టౌన్ ఏబీవీపీ కార్యదర్శిగా, 1995లో కేసముద్రం మండల కార్యదర్శిగా, 2002 నుంచి 2003 వరకు బీజేవైఎం మండల అధ్యక్షుడిగా పని చేశాడు. 2003 నుంచి 2006 వరకు బీజేవైఎం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా, 2006 నుంచి 2009 వరంగల్ జిల్లా కార్యదర్శిగా, 2015 నుంచి 2017 వరకు రాష్ట్ర కార్యదర్శిగా, 2017 నుంచి 2023 వరకు బీజేపీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2024న ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేశారు. ఆయన చేసిన సేవలను రాష్ట్ర పార్టీ గుర్తించి మానుకోట బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన క్యామవల్ శ్యాంసుందర్‌శర్మతో పాటు డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన నీలికుర్తి గోవర్దన్‌రెడ్డిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని విద్యుత్ రూరల్ ఏఈ కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై సదస్సును నిర్వహించనున్నట్లు రూరల్ విద్యుత్ ఏఈ వెంకటేష్ గురువారం తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విద్యుత్ వినియోగదారుల చైర్‌పర్సన్ ఎన్‌వి. వేణుగోపాలచారి హాజరవుతున్నారని చెప్పారు. ఎవరైన విద్యుత్ సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందించవచ్చన్నారు. అక్కడికక్కడే సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెంకటేష్ చెప్పారు.

'ఉద్యమ కారులకు ఇంటి స్థలాలను కేటాయించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు

మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : స్వరాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ఒక్కొక్కరికి 250 గజాల ఇంటిస్థలాన్ని కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారులు అహ్మద్‌ఖాన్, పుచ్చకాయల రామకృష్ణ, దార్ల శివరాజ్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో గురువారం తెలంగాణ ఉద్యమకారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తామని చెప్పారని 400 రోజులు దాటినా, అది అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం ఉద్యమకారులకు ఇంటి స్థలం ఇవ్వడానికి ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. అనంతరం ఇంటి స్థలం సాధన కోసం ఉద్యమించాలని ఏకగ్రీవంగా తీర్మాణించారు. నీలేష్‌రాయ్, నదీమ్‌ఖాన్, ఎస్కే.ఖయ్యూం, చెక్కల అశోక్, అంబాల కుమార్, గంగుల శ్రీనివాస్, తక్కెళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సరోజినీదేవి చేసిన కృషి మరువలేనిది


మన్నెగూడెంలో మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మ

సీరోలు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఆంగ్లభాష అభివృద్ధికి కవయిత్రి సరోజిని దేవి చేసిన కృషి మరువలేనిదని డోర్నకల్ మండల విద్యాధికారి లక్ష్మ అన్నారు. సీరోలు మండలం మన్నెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం సరోజిని దేవి జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. హెచ్ఎం విత్తనాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముల్కలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మనందరావు, ఏఎంసీ చైర్మన్ అరుణ, ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రశాంతి, విక్టోరియా, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

● మహబూబాబాద్ మండలం మాధవాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరోజినినాయుడు జయంతిని పురస్కరించుకొని హెచ్ఎం సంకా బద్రినారాయణ నేతృత్వంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లభాషలో మధురమైన రచనలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగయ్య, పరమాత్మాచారి, బాబురెడ్డి, సౌభాగ్య, హైమావతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తా

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమిస్తానని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి అన్నారు. మహబూబాబాద్ బీజేపీ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, చింతలపుడి భాస్కర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, యాప సీతయ్య, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, మొసంగి మురళీ, వల్లభు వెంకటేశ్వర్లు, బోయినపల్లి లక్ష్మణ్‌రావు, గడ్డం అశోక్, వెన్నమల్ల అజయ్య, దార ఇందుభారతి, సురేందర్, చెల్పూరి వెంకన్న, ఓర్సు పద్మావతి, సిరికొండ సంపత్, పల్లె సందీప్, రాంబాబు, మల్లం యశ్వంత్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పక్షం బీజేపీ

మరిపెడ, (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఎన్నటికీ ఉపాధ్యాయుల పక్షమేనని పులి సరోత్తంరెడ్డి అన్నారు. మరిపెడలో ఆయన ప్రచార కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వైవీ రావు అధ్యక్షతన నిర్వహించి సరోత్తంరెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటమి భయంతోనే పోటీలో లేవన్నారు. 317 జీవోపై పోరాడిన పార్టీ బీజేపీయేనని గుర్తు చేశారు. ఎన్నికల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి, యాప సీతయ్య, లక్ష్మణ్ నాయక్, ధర్మారపు వెంకన్న, చీకటి మహేశ్, కాంతమ్మ, పెంటయ్య, గంగాధర్, భరత్, వే ణు, మంగమ్మ, గణేశ్, లక్ష్మణ్, నవీన్, భాస్కర్, హరికృష్ణ, హుస్సేన్, లక్ష్మీనారాయణ, వ్యాస్, రహమాన్ పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాలకు సాయం

మరిపెడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : గత సంవత్సరం ఆగస్టు 31 రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న సీతారాంతండా, ఉల్లెపల్లి, బాల్నిధర్మారం గ్రామాలకు చెందిన వరదబాధిత కుటుంబాలకు యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ 34 కుటుంబాలకు ఉపాధి సాయం అందజేసింది. గురువారం మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన మరికొందరికి నిత్యవసర సరకులను సంస్థ ప్రతినిధులు స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్‌గౌడ్‌తో కలిసి అందచేశారు. ఆ గ్రామాలలో సురక్షితమైన తాగు నీటి కోసం ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. పాఠశాలల పునరుద్దరణకు తగిన రూపకల్పనలు చేయించారు. దెబ్బతిన్న ఇళ్లను రిపేరు చేయించారు. సంస్థ ప్రతినిధులు మేరుగు భరత్, రాములు, సతీశ్, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.

గుడుంబా తయారీదారుల బైండోవర్


తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

మరిపెడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మరిపెడ, గిరిపురం, ధర్మారం గ్రామాలు, శివారు పల్లెలు, తండాల్లో గురువారం తొర్రూరు ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి గుడుంబా తయారీదారులను ఏడుగురిని గుర్తించి మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సిబ్బంది సంజీవ, వీరమల్లు, ఖలీల్ పాల్గొన్నారు.

'ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి'

మరిపెడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ఒక్కరు ఇంగ్లీష్ సబ్జెక్ట్‌పై పట్టు సాధించాలని ఆంగ్ల భాష రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ బయ్యాగాని రాంమోహన్ అన్నారు. గురువారం మరిపెడ హైస్కూల్‌లో ఆంగ్ల భాష దినోత్సవం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్ట్‌పై అవగాహన కోసం ఎల్లాను ఏర్పాటు చేసి, పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దేవ్లా, నెహ్రూ, జనార్ధన్, సారయ్య, శ్రీశైలం, ప్రసాద్ పాల్గొన్నారు.

కల్వల, పెనుగొండలో సరోజినీనాయుడు జయంతి

కేసముద్రం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్వల, పెనుగొండ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో గురువారం స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీనాయుడు జయంతిని ఇంగ్లీష్‌డేగా పేర్కొంటూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కల్వలలో విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జ్ హెచ్‌ఎంలు బేతి సత్యనారాయణ, వి.గురునాథరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ విజయం ఖాయం


తొర్రూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

తొర్రూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు రాజేష్, జిల్లా నాయకుడు కొలుపుల శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డి గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. విజ్ఞతతో ఆలోచించి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సర్వోత్తమ్ రెడ్డికి ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, విష్ణు, నవీన్, శివ, రాజు, సంతోష్, శ్రీనివాస్, సురేష్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన

నర్సింహులపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : నర్సింహులపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి అధికారులు గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈ రాజయ్య మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నర్సింహులపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థలం పరిశీలించినట్లు తెలిపారు. ఒకటి, రెండు రోజుల్లో మార్కింగ్ నిర్వహించి పనులు ప్రారంభిస్తామన్నారు. రూ. 5 లక్షల వ్యయంతో ఇల్లు ఎలా నిర్మాంచాలనేదే ఈ మోడల్ హౌజ్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య, ఏఈ జగదీష్ ఉన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఇన్‌చార్జ్ హెచ్ఎం బ్రహ్మనందారెడ్డి

తొర్రూరు, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం బ్రహ్మనంద రెడ్డి అన్నారు. గురువారం సరోజిని నాయుడు జన్మదినం సందర్భంగా తెలంగాణ ఆంగ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఇంగ్లీష్ డిపార్ట్‌మెంటల్ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజిని నాయుడు ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవరెడ్డి, సోమనాథ్, వీరేశం పాల్గొన్నారు.

కంప్యూటర్ సైన్స్‌లో నగేష్‌కు డాక్టరేట్



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మానుకోట పట్టణానికి చెందిన అప్పె నగేష్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో అన్నామలై యూనివర్సిటీ నుంచిడాక్టరేట్ పట్టాను అందుకున్నాడు. హైదరాబాద్‌లోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న నగేష్‌కు అన్నామలై యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాను ప్రదానం చేసింది. నగేష్ మానుకోట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడుగా గతంలో విధులు నిర్వహించాడు. మిషన్ లెర్నింగ్ సహాయంతో 'టమాట పంటల పక్వాన్ని మరియు వచ్చే వ్యాధులను ముందస్తుగా గుర్తించే ప్రక్రియ' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈనెల 10న డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. నగేష్ పీహెచ్‌డీ పట్టాను పొందడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

వ్యాపారుల సిండికేట్‌తోనే మిర్చి ధర తగ్గింపు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వ్యాపారుల సిండికేట్‌తోనే మిర్చికి ధర లభించడం లేదని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ఆరోపించారు. మహబూబాబాద్ ఆపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి.. మిర్చి పంటను రైతులు సాగుచేస్తే వారికి మద్దతు లభించక అప్పుల పాలవుతూ.. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారవర్గాలు అధిక లాభాల కోసం సిండికేట్‌గా ఏర్పడి రైతులను కష్టాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. మిర్చి క్వింటాకు రూ.23 వేలు ఉండగా కేవలం రూ.12 వేలు మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, ప్రభాకర్, జగన్న, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, ఫైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ బహూకరణ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.45 వేల విలువ గల సౌండ్ సిస్టమ్‌ను వంగ సీతయ్య చారిటబుల్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ వంగ శ్రీనివాస్ బహూకరించారు. స్థానిక పాఠశాలలో గురువారం ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలకు ఉపయోగపడే సౌండ్ సిస్టమ్‌ను వంగ సీతయ్య కుమారులు వంగ నాగేశ్వర్‌రావు, వంగ శ్రీనివాస్‌ల తండ్రి సీతయ్య జ్ఞాపకార్థం ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం వంగ నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు.

'హామీలను నెరవేర్చాలి'

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న డిమాండ్ చేశారు. ఈనెల 20న హైదరాబాద్‌లో జరుపతలపెట్టిన సభ వాల్‌పోస్టర్లను గురువారం బోడగుట్టతండాలో ఆవిష్కరించి, మాట్లాడారు. గుజ్జు దేవేందర్, సామ పాపయ్య, ఎస్‌కె.బాబన్న, బాలమల్లు, మల్లేశం, గట్టు మల్లు, శ్రీశైలం, లింగమూర్తి, సోమయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా లింగమంతుల జాతర

● హాజరైన ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని 'విలేజ్'లో గురువారం లింగమంతుల జాతర యాదవులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి పూలగంపలు, పొటేళ్ల బండ్లతో గ్రామం నుంచి శివారులోని లింగమంతుల గుడికి ఊరేగింపుగా వెళ్లారు. ఉదయం నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరయ్యారు. ఆయన వెంట కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్నయాదవ్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, యాదవ సంఘం పెద్దలు ఉన్నారు.

చిన్నముప్పారంలో..

ఇనుగుర్తి, (ఆంధ్రజ్యోతి) : చిన్నముప్పారంలో నిర్వహించిన లింగమంతుల జాతరలో ఎమ్మెల్యే మురళీనాయక్-ఉమా దంపతులు పాల్గొన్నారు. లింగమంతుల గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

'సభను జయప్రదం చేయండి'

నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో మార్చి 10న జరిగే ఎరుకల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌ను గిరిజన జిల్లాగా చెప్పుకుంటున్న ప్రభుత్వాలు స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా గిరిజన తెగలలో ఎరుకల సామాజికవర్గానికి సమాన వాట దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రాయపురం సంపత్, కట్ల పాపయ్య పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ జలాలతో చెరువులు నింపాలి

నెల్లికుదురు ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఎస్సారెస్పీ జలలాతో చెరువులు నింపాలని సీపీఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు తెలిపారు. మునిగలవీడులో ఎస్సారెస్పీ కాలువలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల ప్రభావం రోజురోజుకు పెరగడంతో భూగర్భ జాలాలు ఇంకిపోతున్నాయని పంటలు ఎండిపోయేపరిస్థితి నెలకొందన్నారు. అధికారులు స్పందించి ఎస్సారెస్పీ జలాలతో చెరువులను నింపాలని కోరాడు. యాకయ్య, బిచ్చా, నర్సయ్య జనార్ధన్‌పా ల్గొన్నారు.

వంటగ్యాస్ లీకేజీతో చెలరేగిన మంటలు

పెద్దవంగర, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఇంట్లో ఉన్న వంటగ్యాస్ ప్రమాదవశాత్తు లీకేజీ కావడంతో మంటలు చేలరేగిన ఘటన పోచంపల్లిలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని పోచంపల్లికి చెందిన అలకుంట్ల వెంకటమ్మ ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో గ్యాస్ సిలిండర్ నుంచి పొయ్యి వద్దకు వెళ్లే పైపు నుంచి గ్యాస్ లీకేజీ కావడంతో ఒకసారిగా ఇంట్లో మంటలు చేలరేగాయి. భయాందోళనకు గురైన వెంకటమ్మ బయటకు పరుగుతీసింది. స్థానికులు పాలకుర్తి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఈ ఘటనలో సామగ్రి, ఇతర సామాన్లు పాక్షికంగా కాలిపోయాయి.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

డోర్నకల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వారిపై శాఖపరమైన కేసులు నమోదు చేస్తామని విద్యుత్‌శాఖ డీఈ విజయ్ హెచ్చరించారు. గురువారం లింబియాతండా, కస్నాతండాల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. అలా కాకుండ అనధికారికంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆయన వెంట డోర్నకల్ ట్రాన్స్‌కో ఏఈ కిరణ్ ఉన్నారు.

రైలు ఢీకొని వృద్ధురాలి మృతి

గార్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. డోర్నకల్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో సుమారు (65) చెందిన మహిళ దిగువ లైన్ ప్లాట్‌ఫామ్ రైల్‌ట్రాక్ కింద పడి మృతి చెందింది. మృతి చెందిన మహిళ ఎర్ర చీర ధరించి ఉంది. వివరాలకు డోర్నకల్ రైల్వేపోలీసులను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత : కేసు నమోదు

గార్ల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని సత్యనారాయణపురం సమీపంలో ఉన్న అలుగేరు నుంచి అక్రమంగా ఇసుకను బుధవారం రాత్రి తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. దీంతో బయ్యారం మండలం సంతులాల్ పోడ్ చెందిన తేజవత్ శ్రీను అదుపులోకి తీసుకొని, ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రియాజ్ పాషా గురువారం తెలిపారు.

విశ్వసనీయత కోల్పోయిన ప్రభుత్వం

● మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

కురవి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. 14 నెలల్లోనే ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ విమర్శించారు. కురవిలో గురువారం నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికలను ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. గ్రామాల్లో తాగునీటి, కరెంట్ సరఫరా, పరిశుభ్రతను పట్టించుకునే ప్రజాప్రతినిధులే లేకుండా పోయారని అన్నారు. ఓడిపోతామని భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక ఎన్నికలకు వెళ్లడంలేదని, ఎన్నికలు ఎప్పుడు పెట్టిన బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, గుగులోతు రవినాయక్, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గుడిబోయిన రాంచంద్రయ్య, ఐలు నరహరి, నామ సైదులు, యానాల గంగాధర్‌రెడ్డి, నెహ్రూనాయక్, బాదె నాగయ్య, బత్తుల వెంకన్న, బాదావత్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

